SET - II

# సంగ్రహణాత్మక మదింపు - 1 - 2016 - 2017
## సాంఘికశాస్త్రం - పేపర్ - 1
## (తెలుగు మీడియం)
## పార్టు - ఎ & బి

**తరగతి : 9)** **(గరిష్ఠ మార్కులు: 40)** **(సమయం : 2.45 గం॥**

---

**మార్కులు: 30** **పార్టు - ఎ** **సమయం: 2 గం॥**

*సూచనలు:*

*1. ప్రశ్నాపత్రము చదువుకోవడానికి 15 నిమిషములు, జవాబులు రాయడానికి 2.30 గంటలు కేటాయించబడినది.*

*2. పార్ట్-ఎ ప్రశ్నలకు జవాబు పత్రంలో జవాబులు రాయాలి.*

*3. పార్ట్-ఎ ప్రశ్నాపత్రాన్ని విద్యార్థులు తమ వెంట తీసుకువెళ్ళవచ్చును.*

*4. మ్యాప్ మరియు పార్ట్-బి (బిట్ పేపర్)ను జవాబు పత్రానికి జతచేసి, ఇన్విజిలేటరుకు ఇవ్వాలి.*

### *సెక్షన్ - 1*

*సూచనలు:* *1) ఈ క్రింది నాలుగు ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.*

*2) ఈ ప్రశ్నలకు అంతర్గత అవకాశం (Internal Choice) కలదు.*

*3) ప్రతి ప్రశ్నకు 4 మార్కులు.* *4×4=16*

1. వృక్షజాలం – చెట్లు, మొక్కలు, గడ్డి వంటివి రాళ్ళను ఏ విధంగా ప్రభావితం చేస్తాయి ? రాళ్ళల్లో ఉండే నెర్రలు, రంధ్రాలలోకి వేళ్ళను చొప్పించటం ద్వారా అవి వాతావరణ ప్రభావానికి గురయ్యేలా చేస్తాయి. నీళ్ళు, తేమ రాళ్ళు లోపలికి ప్రవేశించటానికి దోహదం చేసి, వాటి విచ్ఛిన్నాన్ని వేగిరపరుస్తాయి. ఇంకోవైపున నేలను మొక్కలు, గడ్డి మొక్కలు కప్పి ఉంటే గాలి, నీరు ద్వారా కోతకు గురికాకుండా అడ్డుకుంటాయి.

**పై పేరాను చదివి, శిలావరణం మీద జీవావరణం ప్రభావం ఎలా ఉంటుందో వ్యాఖ్యానించుము ?**

**(లేదా)**

భూమితో పోలిస్తే సముద్రాల మీద ఉష్ణోగ్రతలలో అంత తేడా ఉండదు. కానీ ఈ కొద్దిపాటి తేడాలే ఎంతో ప్రభావాన్ని చూపుతాయి. పసిఫిక్ మహాసముద్రంలోని ఉష్ణోగ్రతల తేడాల వల్ల ఏర్పడే "ఎల్‌నినో" "లానినో" ల వల్ల భారతదేశ నైరుతి పవనాలు ప్రభావితమౌతాయి. **"సముద్రాల మీద ఉండే ఉష్ణోగ్రతలలో తేడాలు" భూమి వాతావరణం పై ప్రభావాన్ని చూపుతాయి." దీనిపై మీ వ్యాఖ్యానాన్ని వ్రాయండి ?**

2. అక్షాంశాలు ఒకదానికొకటి సమాంతరంగా ఉంటాయి. కాబట్టి వాటిని "సమాంతర రేఖలు" అని కూడా అంటారు. రేఖాంశాలను "మెరిడియన్లు" ని కూడా అంటారు. మెరిడియన్ అంటే మధ్యాహ్నం అని అర్థం. ఇది మెరిడియానస్ అన్న లాటిన్ పదం నుండి వచ్చింది. ఒక రేఖాంశం దగ్గర సూర్యుడు నడినెత్తిన ఉంటే, మధ్యాహ్నం అవుతుంది. అంటే రేఖాంశాలు సమయానికి సంబంధించినవన్నమాట. వీటిని మధ్యాహ్న రేఖలని కూడా అంటారు.

***పై పేరాను చదివి, క్రింది ప్రశ్నలకు సమాధానాలు వ్రాయుము.***

1. మధ్యాహ్నం ఎప్పుడు అవుతుంది ?
2. లాటిన్ బాషా పదం నుండి ఏ పదం వచ్చింది ?
3. సమాంతర రేఖలని వేటినంటారు ?
4. రేఖాంశాలు దేనిని తెలియజేస్తాయి ?

**(లేదా)**

| **జల భాగం** | **మొత్తం నీటిలో శాతం** |
|---|---|
| మహా సముద్రాలు | 97.25% |
| ధృవ, మంచు ప్రాంతాలు హిమానీ నదులు | 2.05% |
| భూగర్భ జలం | 0.68% |
| సరస్సులు | 0.01% |
| నేలలో తేమ | 0.005% |
| వాతావరణం | 0.001% |
| నదులు | 0.0001% |
| జీవావరణం | 0.00004% |

**పై పట్టికను ఆధారం చేసుకొని, క్రింది ప్రశ్నలకు సమాధానాలు వ్రాయుము.**

1. ఎక్కువ మొత్తంలో నీరు ఏ జలభాగంలో ఉంది ?
2. తక్కువ నీటి శాతం ఏ జల భాగంలో ఉంది ?
3. ఒక్క శాతం కంటే నీరు కలిగిన జల భాగాలను రెండింటిని తెల్పుము ?
4. ఏ జల భాగంలో నీరు ఉప్పగా ఉంటుంది ?

3. భూమి ఏర్పడటం, దాని నిర్మాణం గురించి అధ్యయనం చేయడం ఎందుకు కష్టమైనది ?

**(లేదా)**

వనరులుగా మహాసముద్రాలు ఏ విధంగా ఉపయోగపడుతున్నాయి ?

4. ఇచ్చిన ప్రపంచ పటంలో ఈ క్రింది వాటిని గుర్తించుము.

1. U.S.A. 2. జపాన్ 3. ఇటలీ 4. వెస్ట్ ఇండీస్

**(లేదా)**

భూగోళం పటం గీసి, వాటిపై ప్రధాన అక్షాంశాలను నాలుగింటిని గీసి, పేర్లు తెల్పుము.

### ***సెక్షన్ - 2***

***సూచనలు: 1) ఈ క్రింది అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.***

***2) ప్రతి ప్రశ్నకు 2 మార్కులు.*** ***5×2=10***

5. స్థానిక కాలం – ప్రామాణిక కాలం మధ్యగల తేడాలను తెల్పుము ?

6. బీచ్‌లు ఎలా ఏర్పడతాయి ? కొన్ని బీచ్‌ల పేర్లు వ్రాయండి ?

7. మహా సముద్రాల ఉపరితల నీటిలో లవణీయతను ప్రభావితం చేసే అంశాలు ఏవి ?

8. ప్రపంచంలో అతిపెద్ద డెల్టా సుందర్‌బన్, గంగ, బ్రహ్మపుత్ర నదులు బంగాళాఖాతంలో కలిసే చోట ఇది ఏర్పడింది. మన రాష్ట్రంలో కృష్ణా, గోదావరి నదులకు విస్తారమైన డెల్టా ప్రాంతాలు ఉన్నాయి.

**క్రింది ప్రశ్నలకు పై పేరా ఆధారంగా సమాధానాలు వ్రాయుము.**

1. ప్రపంచంలో అతిపెద్ద డెల్టా ఏది ?
2. మన రాష్ట్రంలో ఏ నదులకు డెల్టా ప్రాంతాలు ఉన్నాయి ?

9. భూమి నీలి గ్రహం అనడం సరైనదేనా ? సముద్రాలను ప్రభావితం చేసే మీ చర్యల్లో ఒకదానిని వివరించండి ?

**SET - II**

## *సెక్షన్ - 3*

*సూచనలు:* *1) ఈ క్రింది నాలుగు ప్రశ్నలకు సమాధానములు వ్రాయండి.*

*2) ప్రతి ప్రశ్నకు 1 మార్కు.* *4×1=4*

10. గ్రీనిచ్ రేఖాంశం ఏ దేశం గుండా పోతుంది ?

11. వాతావరణం అంటే ఏమిటి ?

12. మృత్తికా క్రమక్షయ నివారణకు తగిన సూచనలు చేయుము ?

13. మీకివ్వబడిన పటం నందు గోండ్వానా భూభాగంను గుర్తించుము ?

* * * * *

SET - II

# సంగ్రహణాత్మక మదింపు - 1 - 2016 - 2017
## సాంఘికశాస్త్రం - పేపర్ - 1
## (తెలుగు మీడియం)
## పార్టు - బి

తరగతి: 9)　　(మార్కులు: 10)　　(సమయం: 30 ని॥

విద్యార్థిపేరు: .............................................. క్రమసంఖ్య: ..............................

| విద్యా ప్రమాణాలు | A.S-1 | A.S-2 | A.S-3 | A.S-4 | A.S-5 | A.S-6 | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్య | 5,6,7,10,11 పార్టు-బి (14-29) | 1 | 2, 8 | 3 | 4, 13 పార్టు-బి 30, 31 | 9,12 పార్టు-బి 32,33 | 33 |
| కేటాయించిన మార్కులు | 16 | 04 | 06 | 04 | 06 | 04 | 40 |
| పొందిన మార్కులు | | | | | | | |
| గ్రేడు | | | | | | | |

## పార్టు - బి

*సూచనలు: 1. సరైన జవాబును ఎన్నుకొని వాటి ఎదురుగా ఉన్న అక్షరాన్ని A,B,C మరియు D లలో ఒకదానిని బ్రాకెట్‌నందు గుర్తించుము.*

*2. ప్రతి ప్రశ్నకు ½ మార్కు.*　　*20×½=10*

14. భూమి స్థితి $1^0$ రేఖాంశం మీద జరగడానికి ఎన్ని నిమిషాలు పడుతుంది. ( )

ఎ) 2　బి) 3　సి) 4　డి) 5

15. మొత్తం అక్షాంశాల సంఖ్య. ( )

ఎ) 180　బి) 179　సి) 182　డి) 181

16. ఖండ చలన సిద్ధాంతాన్ని ప్రతిపాదించినవారు. ( )

ఎ) మాల్థస్　బి) అల్ఫ్రెడ్ వెజినర్　సి) మార్షల్　డి) డేవిడ్ రికార్డో

17. భూమిని 24 కాలమండలాలుగా విభజించారు అయితే, ఒక్కొక్క కాలమండలానికి ఎన్ని రేఖాంశాలు ఉంటాయి ? ( )

ఎ) 10　బి) 15　సి) 20　డి) 25

18. పర్యావరణ సంక్షోభాన్ని ఎదుర్కోటానికి ప్రధాన కారణం. ( )
ఎ) అడవులను నరకడం
బి) భూవనరులను యదేచ్ఛగా దోచుకోవడం
సి) నదుల, కొండలను కూడా నాశనం చేయడం
డి) పైవన్నీ

19. భూమి మీద ఉన్న అవరణముల సంఖ్య. ( )
ఎ) 3 బి) 4 సి) 5 డి) 2

20. మొదటి శ్రేణి భూస్వరూపానికి ఉదాహరణ. ( )
ఎ) ఖండాలు బి) మహాసముద్రాలు
సి) పై రెండూ డి) ఏదీ కాదు

21. ఫ్యూజియామా అగ్ని పర్వతం ఈ దేశంలో కలదు. ( )
ఎ) సిసిలీ బి) వెస్ట్ ఇండీస్ సి) ఇటలీ డి) జపాన్

22. క్రింద సన్నగా, పైన వెడల్పుగా ఉండే లోతైన లోయను ఈ విధంగా పిలుస్తారు. ( )
ఎ) 'V' ఆకారపు లోయ బి) 'L' ఆకారపు లోయ
సి) 'D' ఆకారపు లోయ డి) ఏదీ కాదు

23. ప్రపంచంలో ఎత్తైన జలపాతం. ( )
ఎ) ఏంజిల్ బి) నయాగరా సి) కుంతల డి) జోగ్

24. వాతావరణంలోని నీరు భూమి ఉపరితలానికి చేరటం. ( )
ఎ) బాష్పీభవనం బి) అవపాతం సి) రవాణా డి) ద్రవీభవనం

25. అమెరికాల నుంచి ఆసియా, ఓషియానాలను వేరు చేస్తున్న మహాసముద్రం. ( )
ఎ) అట్లాంటిక్ బి) హిందూ సి) పసిఫిక్ డి) ఆర్కిటిక్

26. ప్రపంచంలో లోతైన అగాధం పేరు. ( )
ఎ) ఛాలెంజర్ బి) మెరియానా సి) నేర్స్ డి) 1 మరియు 2

27. సముద్రంలో ఒకే లవణీయత ఉన్న ప్రాంతాలను కలిపే రేఖలను ఏమంటారు. ( )
ఎ) ఐసోబార్ బి) ఐసోహలైన్ సి) ఐసోహైట్స్ డి) ఏదీ కాదు

28. ప్రతి 1000 గ్రాముల నీటిలో ఎన్ని గ్రాముల ఉప్పు సాధారణంగా ఉంటుంది. ( )

ఎ) 30 బి) 35 సి) 40 డి) 45

29. గ్రీనిచ్ రేఖాంశం ($0^0$) వద్ద మధ్యాహ్నం 1 గంట అయితే, అప్పుడు భారత్‌లో సమయం ........... గంటలు. ( )

ఎ) ఉదయం 5.30 గంటలు బి) సాయంత్రం 5.30 గంటలు

సి) ఉదయం 6.30 గంటలు డి) సాయంత్రం 6.30 గంటలు

30. అతి తక్కువ లవణీయత గల సముద్రం. ( )

ఎ) ఎర్ర బి) నల్ల

సి) బాల్టిక్ డి) ఏదీ కాదు




31. సాధారణ లవణీయత కన్నా ఎక్కువ లవణీయత ఏ సముద్రంలో ఉంది. ( )

ఎ) మధ్యధరా బి) నల్ల సి) బాల్టిక్ డి) ఏదీ కాదు

32. భూమధ్యరేఖ నుంచి ధృవాల వైపునకు సమాంతర వృత్తాలు ఉన్నాయి. ప్రతి వృత్తాన్నీ .......... అంటారు. ( )

ఎ) రేఖాంశం బి) అక్షాంశం సి) గ్రిడ్ డి) ఏదీ కాదు

33. పునరావృతమయ్యే వనరు. ( )

ఎ) పెట్రోలు బి) గ్యాస్ సి) నీరు డి) ఎ మరియు బి

* * * * *

**SET - II**

Q.No.13.



